● గంటలోనే తొలగించారు..



మాజీ మంత్రి హరీశ్‌రావు ఫ్లెక్సీలను తొలగించడంపై పలువురు మండిపడుతున్నారు. రేవంత్ ప్రభుత్వానిది ఇదేం ద్వంద్వ వైఖరి అని నిలదీస్తున్నారు. హరీశ్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లను జీహెచ్‌ఎంసీ సిబ్బంది రాత్రికి రాత్రే తొలగించారు. మహానాడు సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వద్ద పది రోజులుగా ఏర్పాటు చేసిన టీడీపీ ఫ్లెక్సీలను మాత్రం అలాగే ఉంచారు. అలాగే మెట్రో పిల్లర్లు, కూడళ్లలో నెలల తరబడి ఉన్న సీఎం, పీసీసీ చీఫ్ ఫొటోలు తొలగించకుండా హరీశ్‌రావు ఫ్లెక్సీలను మాత్రం తొలగించడం కక్ష సాధింపు చర్యలకు నిదర్శనమని పలువురు పేర్కొంటున్నారు.

● పదిరోజులైనా.. వదిలేశారు!



# హరీశ్‌రావు ఫ్లెక్సీల తొలగింపు

- సర్కారు దుర్మార్గంపై బీఆర్‌ఎస్ నేతల ఆగ్రహం
- రేవంత్ కనుసన్నల్లోనే ఫ్లెక్సీల చించివేత: కొప్పుల
- సర్కాను నిలదీస్తున్నారన్నే దుగ్ధతోనే: ఎర్రోళ్ల శ్రీనివాస్

హైదరాబాద్ జూన్ 3 (నమస్తేతెలంగాణ): మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్ల తొలగింపుపై గులాబీ శ్రేణులు భగ్గుమన్నాయి. దుర్మార్గాలకు కాంగ్రెస్ పరాకాష్ఠగగా మారిందని మండిపడ్డారు. ఆయన ఎదుగుదలను చూసి ఓర్వలేక చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కనుసన్నల్లోనే అధికారులు హరీశ్‌రావు ఫ్లెక్సీలు, బ్యానర్లను చించివేశారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ఫొటోలను చించినంత మాత్రాన ఆయన అభిమానాన్ని, ప్రజాదరణను తగ్గించలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఇలాంటి పైశాచిక పోకడలు, దిగజారుడు రాజకీయాలను గతంలో ఏనాడూ చూడలేదన్నారు. ఫొటోలను చూసే ఇంతగా భయపడిపోతే ఎలా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన హరీశ్‌రావు ఫొటోలు, ఫ్లెక్సీలను రాత్రికిరాత్రే తొలగించడాన్ని ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఖండించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతోనే ఫ్లెక్సీలను తీసివేశారని మంగళవారం ఎక్స్ వేదికగా ఆరోపించారు. మెట్రో పిల్లర్లు, కూడళ్లలో నెలల తరబడి ఉన్న సీఎం, పీసీసీ చీఫ్ ఫొటోలు తొలగించకుండా హరీశ్‌రావు ఫ్లెక్సీలను మాత్రం తొలగించడం కక్ష సాధింపు చర్యలకు నిదర్శనమన్నారు. ఇంతటి దిగజారుడు రాజకీయాలను ఏనాడు చూడలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. సర్కారు అలసత్వం, రేవంత్ నిర్లక్ష్యాన్ని అడుగడుగునా నిలదీస్తున్నారనే దుగ్ధతోనే దుర్మార్గాలకు దిగుతున్నదని విరుచుకుపడ్డారు. ఫ్లెక్సీలు చించినంత మాత్రాన హరీశ్‌రావుపై అభిమానం ఇసుమంత కూడా తగ్గదనే విషయం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ప్రజల మన్ననలు పొందిన నాయకుడిని చిన్నగా చూపాలనుకోవడం వారి అవివేకానికి నిదర్శమన్నారు. 'అధికార పార్టీ నేతల అడుగులకు మడుగులొత్తుతూ పరిధి దాటి వ్యవహరిస్తున్న అధికారులు తస్మాత్ జాగ్రత్త' అని హెచ్చరించారు. మూడేండ్లలో వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆరేనని, ఇలాంటి దుశ్చర్యలకు తగిన సమాధానం చెప్తామని హెచ్చరించారు.

**కాంగ్రెస్‌లో వణుకు: ఎమ్మెల్యే మాధవరం**

'బీఆర్‌ఎస్ నేతల ఫ్లెక్సీలు చూస్తే కాంగ్రెస్‌లో వణుకుపుడుతున్నది. అందుకే రాత్రికిరాత్రే హరీశ్‌రావు జన్మదిన ఫ్లెక్సీలను తొలగించారు' అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మండిపడ్డారు. ప్రజల కోసం పనిచేయాల్సిన అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని ఆరోపించారు. అధికారుల అత్యుత్సాహం సరికాదని, భవిష్యత్తులో వడ్డీతో సహా చెల్లిస్తామని హెచ్చరించారు.

## మందమర్రిలో ఫ్లెక్సీ రగడ

- బీఆర్‌ఎస్ ఫ్లెక్సీలను తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది యత్నం
- అడ్డుకున్న బీఆర్‌ఎస్ నేతలు

మందమర్రి, జూన్ 3 : మంచిర్యాల జిల్లా మందమర్రి మున్సిపాలిటీలో ఫ్లెక్సీల వివాదం తారాస్థాయికి చేరింది. పాతబస్టాండ్ ఏరియాలో బీఆర్‌ఎస్ నాయకులు పార్టీ రజతోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను మంగళవారం తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది పూనుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ నాయకులు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకుని ఫ్లెక్సీల తొలగింపును అడ్డుకున్నారు. మున్సిపల్ సిబ్బంది గో బ్యాక్, కమిషనర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మున్సిపల్ కార్యాలయం ప్రధాన గేటు ఎదుట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వద్ద నిరసన తెలిపారు. వినతి పత్రం తీసుకోవాలని సిబ్బందిని కోరగా వారు నిరాకరించారు. దీంతో వినతి పత్రాన్ని కార్యాలయ గుమ్మానికి సమర్పించారు.

# ఘనంగా హరీశ్ జన్మదినం

- రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు
- లండన్‌లోనూ వేడుకగా బర్త్‌డే.. కేసీఆర్, కేటీఆర్ శుభాకాంక్షలు



హరీశ్‌రావును కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్తున్న బీఆర్‌ఎస్ నేతలు

హైదరాబాద్ జూన్ 3 (నమస్తేతెలంగాణ): మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదిన వేడుకలను మంగళవారం పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా జరుపుకొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మొక్కలు నాటి అభిమానాన్ని చాటుకున్నారు. బీఆర్‌ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం ఇనుగుర్తిలో హరీశ్‌రావు జన్మదినాన్ని వేడుకగా నిర్వహించారు. వద్దిరాజు తన తల్లిదండ్రుల స్మృతివనంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి కేక్ కట్ చేశారు. హరీశ్ నివాసంలో సోమవారం రాత్రి కర్నాటి విద్యాసాగర్, మేడె రాజీవ్‌సాగర్, ధర్మేందర్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, మఠం భిక్షపతి హరీశ్‌రావుతో కేక్ కట్ చేయించారు.

**అమెరికాలోని డాలస్‌లో..**

పెద్దపల్లి జిల్లా బీఆర్‌ఎస్ నేత రఘువీర్ సింగ్ ఆధ్వర్యంలో అమెరికాలోని డాలస్‌లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై ప్రవాస తెలంగాణవాసుల సమక్షంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ పాల్గొన్నారు. లండన్‌లోని ప్రఖ్యాత టవర్ బ్రిడ్జి వద్ద బీఆర్‌ఎస్ యూకే మెంబర్షిప్ విభాగం కో ఆర్డినేటర్ అంజన్‌రావు అధ్యక్షతన కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. ఖమ్మం జిల్లాకు చెందిన బీఆర్‌ఎస్ నేత ఉప్పల వెంకటరమణ ఒడిశాలోని పూరి బీచ్‌లో హరీశ్‌రావు సైకత శిల్పం రూపొందించి శుభాకాంక్షలు చెప్పి అభిమానాన్ని చాటుకున్నారు.

## కేసీఆర్, కేటీఆర్ శుభాకాంక్షలు

మాజీ మంత్రి హరీశ్‌రావుకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హరీశ్‌రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు చెప్పిన కేసీఆర్, కేటీఆర్‌కు హరీశ్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

# పైసా రాలేదు.. పైగా అభాసుపాలు!

- పెట్టుబడులు దేవుడెరుగు.. పరువు గంగపాలు
- అందాల పోటీల నిర్వహణలో కాంగ్రెస్ సర్కారు విఫలం
- ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ బద్నాం
- అగ్గిరాజేస్తున్న మిస్ ఇంగ్లండ్ వివాదం
- మిస్ వరల్డ్ పోటీలకు అవురావురుమంటూ హాజరైన ప్రజా ప్రతినిధులు
- నాలుగుసార్లు హాజరైన సీఎం రేవంత్

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 3 (నమస్తే తెలంగాణ): మిస్ వరల్డ్ పోటీలు.. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రాధాన్యం ఉన్న పోటీలు! ప్రపంచదేశాలన్నీ బరిలో నిలుస్తాయి. ప్రపంచ మీడియా అంతా ఆ పోటీల కవరేజీలో భాగమవుతుంది. ఏ ఒక్క చిన్న అవాంఛనీయ సంఘటన జరిగినా ప్రపంచం అంతా క్షణాల్లో పాకిపోతుంది. 74 ఏండ్లుగా 'మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ అందాల పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్నది. కానీ, ప్రపంచ చరిత్రలోనే తొలిసారి హైదరాబాద్ వేదికగా జరిగిన మిస్ వరల్డ్ పోటీలు అభాసుపాలయ్యాయి. రేవంత్ సర్కారు అతి జోక్యం, అవగాహనలేమితో అంతర్జాతీయ స్థాయి పోటీలు కాస్త గల్లీ పోటీల మాదిరిగా సాగాయి. తెలంగాణ సంస్కృతిని అవమానపరిచేలా వ్యవహరించారు. కొందరు ప్రభుత్వ పెద్దలు, వారి సన్నిహితులు పోటీదారుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్టు ఆరోపణలొచ్చాయి. మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ హైదరాబాద్‌లో తనకు ఎదురైన వేధింపులపై కన్నీటిపర్యంతమైంది. తనను వేశ్యలా చూశారంటూ ఆవేదన చెందింది.

**కాళ్లు కడిగించి.. బుకాయించి..**

రామప్ప ఆలయ సందర్శన సమయంలో అందాల భామల కాళ్లను అక్కడి తెలంగాణ మహిళలతో కడిగించారు. ఈ చర్యపై తెలంగాణ మహిళాలోకం ఆగ్రహం వ్యక్తంచేసింది. పిల్లలమర్రి సందర్శన సందర్భంగా మిస్ వరల్డ్ కంటెస్టెంట్ల ప్రోగ్రాంలో వేదికపై ఉన్న మంత్రి జూపల్లి కృష్ణారావు.. వేదిక ముందు కూర్చొన్న ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతిరెడ్డిని చూపిస్తూ.. 'అదిగో.. ఆయన తిరుపతిరెడ్డి.. సీఎం బ్రదర్..' అంటూ పోటీదారులకు పరిచయం చేశారు. పోటీలకు ఎలాంటి సంబంధం లేని, ప్రభుత్వంలోనూ ఎలాంటి పదవిలేని తిరుపతిరెడ్డిని కంటెస్టెంట్లకు ఎందుకు పరిచయం చేయాల్సి వచ్చిందో మంత్రికే తెలియాలి.

**స్పాన్సర్ల కోసమేనా?**

పోటీలు నిర్వహిస్తే కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని సర్కారు చెప్పుకోగా.. కనీసం ఆ పోటీలను నిర్వహించడానికి స్పాన్సర్లు కూడా ముందుకు రాలేదు. దీంతో నిధులు సమకూర్చుకోవడానికి వివిధ రంగాల ప్రముఖులతో విందులు, ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. ఇందులో కంటెస్టెంట్లను ఆకర్షణగా నిలబెట్టారు. సాధారణంగా అందాల పోటీలు ఎక్కడ జరిగినా ఆ పోటీలకు సంబంధించి మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్, ఏజెన్సీలు చూసుకుంటాయి. కేవలం భద్రతాపరంగా సంబంధిత రాష్ట్రాల ప్రభుత్వాలు అండగా నిలుస్తాయి. కానీ, తెలంగాణలో మాత్రం అందుకు విరుద్ధంగా అందాల పోటీలను ప్రభుత్వమే నిర్వహించింది. సుమారు రూ.200 కోట్లకుపైగా ఖర్చు చేసినట్టు ఆరోపణలున్నాయి.

**చౌమహల్లాలో రెచ్చిపోయిన నాయకులు?**


చౌమహల్లా ప్యాలెస్‌లో సుమారు 300 మంది అతిథులతో జరిగిన విందు వ్యవహారం తీవ్ర వివాదాస్పదమైంది. డిన్నర్ పేరుతో అందగత్తెలందరినీ ఒక చోటుకు చేర్చి అతిథులను అలరించాలంటూ ఓ అధికారి సూచించారని, అతిథులకు కూడా మీకు నచ్చినట్టు ఉండొచ్చని పరోక్షంగా హింట్ ఇచ్చాడనే ఆరోపణలొచ్చాయి. అక్కడున్న అతిథుల్లో కొందరు కంటెస్టెంట్లతో అమర్యాదగా మాట్లాడుతూ.. వారిని లైంగికంగా వేధించినట్టు ఆరోపణలున్నాయి. ఈ విందులో తనకు ఎదురైన చేదు అనుభవాలను మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ ఒక్కొక్కటిగా తమ దేశంలోని మీడియాకు వెల్లడించడం ఇప్పుడు అగ్గి రాజేస్తున్నది. పోటీల నుంచి ఆమె తప్పుకొని, ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయి, తన కష్టాలను 'ద సన్' మ్యాగజైన్‌తో చెప్పుకున్నది. దీనిపై సమగ్ర విచారణ జరపాల్సిన ప్రభుత్వం నిర్లిప్తంగా వ్యహరించింది. నిర్వహణకు బాధ్యుడిగా ఉన్న జయేశ్‌రంజన్ ఓ అడుగు ముందుకేసి మ్యాగీ చేసిన ఆరోపణల్లో నిజం లేదని కొట్టిపారేశారు. 'ద సన్' పత్రికకు విశ్వసనీయత లేదని, అసత్యాలను ప్రచారం చేస్తుందని ఆరోపించారు. ఒక మహిళా తనను వేధించారంటూ నోరు విప్పితే విచారణకు ఆదేశించాల్సింది పోయి, ఏమీ లేదంటూ కొట్టిపారేయడం విమర్శలకు దారితీసింది. సదరు మహిళ ప్రఖ్యాత 'ద గార్డియన్' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ తనకు హైదరాబాద్‌లో జరిగిన వేధింపులను వ్యక్తంచేయడం విశేషం.

**అందాల పోటీలతో రాష్ట్రానికి ఒరిగిందేంటి?**

అందాల పోటీలతో రాష్ట్రానికి ఒరిగిందేంటి? రూ.200 కోట్లు దుబారా చేసి సాధించిందేంటి? అంటూ బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మిస్‌వరల్డ్ కాంటెస్ట్‌తో ఎన్ని వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయో చెప్పాలని మంగళవారం ఎక్స్ వేదికగా నిలదీశారు. బీఆర్‌ఎస్ హయాంలో కేటీఆర్ ప్రోద్బలంతో రూ.47 కోట్లు వెచ్చించి నిర్వహించిన ఫార్ములా- ఈ రేస్ పోటీలతో రూ.700 కోట్లు పెట్టుబడులు వచ్చాయని, ఈ-మొబిలిటీ వ్యాలీ పెడతామని ప్రకటించగానే అమరరాజా, హ్యుందాయ్, అలాక్స్, అటెరో లాంటి దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కట్టాయని చెప్పారు. కానీ కాంగ్రెస్ సర్కారు మాత్రం అందాల పోటీలతో సాధించిందేమీ లేదని విమర్శించారు.

## సీఎం నాలుగుసార్లు హాజరు!

సాధారణంగా అందాల పోటీలు ఏ దేశంలో నిర్వహించినా అక్కడి ప్రభుత్వాల భాగస్వామ్యం చాలా తక్కువగా ఉంటుంది. ప్రభుత్వ పెద్దలు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భాలున్నప్పటికీ, పోటీలు పూర్తయ్యే వరకూ హాజరైన పరిస్థితి గతంలో భారతదేశంలోని బెంగళూరు, ముంబై నగరాల్లో జరిగిన పోటీల్లోనూ కనిపించలేదు. కానీ, తెలంగాణ మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు మాత్రం అందాల పోటీల కోసం పూర్తి సమయం కేటాయించారు. కంటెస్టెంట్లకు ఆహ్వానం నుంచి వీడ్కోలు వరకు జరిగిన ప్రతీ కార్యక్రమంలో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా నాలుగుసార్లు అందాల పోటీల్లో పాల్గొనడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మిల్లా మ్యాగీకి చేదు అనుభవం ఎదురైన చౌమహల్లా ప్యాలెస్ విందులోనూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ప్రారంభోత్సవం, చౌమహల్లా ప్యాలెస్ విందు, హైటెక్స్ గ్రాండ్ ఫినాలే, రాజ్‌భవన్‌లో విందు కార్యక్రమాలకు సీఎం హాజరయ్యారు. కాగా, షెడ్యూల్‌లో లేని ప్రైవేట్ కార్యక్రమాలకు సంబంధించి ప్రభుత్వ అతి జోక్యాన్ని మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సైతం ఆక్షేపించినట్టు తెలిసింది. అయినప్పటికీ ఇష్టానుసారం ప్రముఖుల ఇండ్లకు గాలా డిన్నర్‌ల పేరుతో తిప్పి తెలంగాణ ప్రతిష్టను దిగజార్చారు.



## అధికారులే విస్తుపోయేలా.. వేధింపులు వాస్తవమే?

మిల్లా మ్యాగీ ఆరోపణల నేపథ్యంలో శిఖాగోయల్, రమారాజేశ్వరి, సాయిశ్రీతో కూడిన త్రిసభ్య కమిటీ విచారణ జరిపింది. 108 మంది కంటెస్టెంట్ల అభిప్రాయాలను, మిస్ వరల్డ్ నిర్వాహకుల అభిప్రాయాలను సేకరించింది. ఈ కమిటీ మిల్లా మ్యాగీ పాల్గొన్న కార్యక్రమాలన్నింటినీ పరిశీలించినట్టు తెలిసింది. ముఖ్యంగా చౌమహల్లా ఘటన దృష్ట్యా అక్కడ సీసీటీవీ ఫుటేజీని సేకరించగా, అందులో విస్తుగొలిపే విషయాలు బయటపడినట్టు తెలిసింది. కొందరు వ్యక్తులు మిల్లా మ్యాగీని ఫాలోకావడం, ఆమెతో అసహజంగా ప్రవర్తిస్తూ సైగలు చేయడం, ఇబ్బంది కలిగేలా సెల్ఫీలు దిగడం లాంటివి కమిటీ దృష్టికి వచ్చినట్టు సమాచారం. ఈ విషయాలేవీ ఆ కమిటీ బయటకు చెప్పకుండా ప్రభుత్వం నోరు నొక్కేసిందనే ఆరోపణలొస్తున్నాయి. అధికారులు సైతం అంతర్గతంగా మిస్ వరల్డ్ పోటీలను కంపు కంపు చేశారంటూ చర్చించుకుంటున్నారు. త్రిసభ్య కమిటీ నివేదిక బయటకు వస్తే, ప్రకంపనలు పుట్టే ప్రమాదం ఉండటంతో ఇప్పుడు సర్కార్ సైతం అలాంటి కమిటీ ఏమీ తాము వేయలేదని బుకాయిస్తున్నదనే చర్చ జరుగుతున్నది.

### ఆడవారి అందాలను అంగట్లో అమ్ముతారా?

రేవంత్‌రెడ్డి అందాల పోటీలు పెట్టారు. ఇది దేనికి ఉపయోగపడుతుంది? ఆడవాళ్ల అందాలను అంగట్లో అమ్మడానికి పెట్టే పోటీ అది. అందాల పోటీల్లో ఫస్ట్ వచ్చిన వారిని అంబాసిడర్లుగా పెట్టి అమ్మిస్తుంటారు. ప్రజలకు ఉపయోగపడని వస్తువులను వ్యాపారం చేసేందుకు వీరిని ఉపయోగిస్తుంటారు. పవిత్రమైన స్త్రీలు, భారతమాత, మాతృమూర్తి అంటూ మహిళలను గౌరవిస్తాం. అలాంటి గౌరవాన్ని మంటగలిపేలా అందాల పోటీలు నిర్వహిస్తారా? వాళ్లకు వెలకట్టి అమ్మేస్తారా? అందాల పోటీలది హీనచరిత్ర. అదో కార్పొరేట్ వ్యాపారీకరణ. అందాల పోటీలతో టూరిజం పెరుగుతుందా? ఇది చాలా అవమానం. స్త్రీజాతికి అసహ్యం కలిగించే వ్యవస్థ.

-నారాయణ, సీపీఐ జాతీయ కార్యదర్శి



# మ్యాగీ వివాదంపై విచారణ లేదు!

మిస్ ఇంగ్లండ్ ఆరోపణలపై నీళ్లు నమిలిన మంత్రి జూపల్లి

- చౌమహల్లా ప్యాలెస్ సీసీటీవీ ఫుటేజీని బయటపెట్టగలరా? అని మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం దాటవేసిన మంత్రి
- చౌమహల్లా ప్యాలెస్ విందులో ఒక్కో ప్లేటు ధర రూ.8 వేలు
- నిర్వహణ ఖర్చంతా స్పాన్సర్లదే.. ఇంకా పది కోట్లు రావాలి: మంత్రి జూపల్లి వెల్లడి
- మరోసారి రమన్నా రారు.. బాంబు పేల్చిన మంత్రి పొన్నం ఇరకాటంలో సర్కారు




హైదరాబాద్ సిటీ బ్యూరో, జూన్ 3 (నమస్తే తెలంగాణ): అందాల పోటీల్లో తన పట్ల అనుచితంగా ప్రవర్తించారంటూ మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలపై ఎటువంటి విచారణా జరపడం లేదని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. హైదరాబాద్ మిస్ వరల్డ్ పోటీల్లో తనను ఓ వేశ్యలా చూశారని, ఏకాంతంగా గడపాలంటూ మిస్ బిహేవ్ చేశారని మిల్లా మ్యాగీ ఆరోపించిన నేపథ్యంలో మంత్రి జూపల్లి కృష్ణారావు.. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మంగళవారం సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ''మిల్లా మ్యాగీ ఆరోపణలు అవాస్తవం. అలాంటిదేమీ జరగలేదు. ప్రభుత్వం విచారణకు ఎలాంటి కమిటీ వేయలేదు. అసలు ఆ చర్చే లేదు. మిల్లా మ్యాగీ వివాదాన్ని పట్టించుకోవద్దు' అని వ్యాఖ్యానించారు. 'ద సన్', 'ద గార్డియన్' పత్రికల్లో వచ్చిన మిల్లా మ్యాగీ ఇంటర్వ్యూలను తాను చదివానని, ఆమె చెప్తున్నట్టు ఇక్కడ ఏమీ జరగలేదని చెప్పారు. కాగా, 'మిల్లా మ్యాగీ ఆరోపణలు అవాస్తవమైతే చౌమహల్లా ప్యాలెస్‌లో జరిగిన విందు తాలుక సీసీటీవీ ఫుటేజీని బయటపెట్టగలరా?' అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, సమాధానం చెప్పలేక మంత్రి జూపల్లి నీళ్లునమిలారు. సీసీటీవీ ఫుటేజీ అంశాన్ని దాటవేస్తూ ఈ పోటీలతో తెలంగాణ ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని గడించిందని చెప్పారు. 'మిల్లా మ్యాగీ వివాదంపై కమిటీ కూడా వేశారు కదా.. ఇప్పుడు అలాంటిదేమీ లేదంటే ఏమనుకోవాలి?' అని మీడియా ప్రతినిధులు మరో ప్రశ్న వేయగా.. 'కమిటీ లేదు.. ఏంలేదు' అని జూపల్లి జవాబిచ్చారు. జయేశ్‌రంజన్ కమిటీని నియమించినట్టు అనేక మీడియా సమావేశాల్లో చెప్పారు కదా? అని మళ్లీ ప్రశ్నించగా.. 'అదేమీ లేదు.. కమిటీ వేయలేదు' అని మంత్రి బదులిచ్చారు. మిల్లా మ్యాగీ వివాదంపై మంత్రి స్పష్టత ఇవ్వకుండా దాటవేసే సమాధానాలు, పొంతనలేని విషయాలు మాట్లాడటం అనుమానాలకు తావిస్తున్నది.

**ఇంకా పది కోట్లు రావాలి**

మిస్ వరల్డ్ నిర్వహణకు రూ.31 కోట్లు ఖర్చైందని మంత్రి జూపల్లి వివరించారు. అందులో స్పాన్సర్ల నుంచి రూ.21 కోట్లు వచ్చాయని, మరో రూ.పది కోట్లు రావాల్సి ఉన్నదని తెలిపారు. ఒకవేళ అవి రాకపోతే ప్రభుత్వమే ఆ ఖర్చు భరించాల్సి ఉంటుందని చెప్పారు. చౌమహల్లా ప్యాలెస్‌లో జరిగిన విందు లో ఒక్కో ప్లేటుకు రూ.లక్ష ఖర్చు చేసినట్టు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని, ఒక్కో ప్లేటుకు రూ.8 వేలు మాత్రమే ఖర్చు చేశామని పేర్కొన్నారు. ఒక్కో కంటిస్టెంట్‌కు 30 తులాల బంగారం ఇచ్చామనేది కూడా అవాస్తవమనని చెప్పారు.

## రమ్మన్నా.. రారు..!



మిల్లా మ్యాగీ ఆరోపణలు, ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రేవంత్ సర్కారును రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు మరింత ఇరకాటంలో పడేసివిగా ఉన్నాయి. మిస్ వరల్డ్ పోటీలపై మంగళవారం సచివాలయంలో మంత్రి జూపల్లి నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి పొన్నం కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా .. 'మీ పాలనాకాలంలో మరోసారి అందాలు పోటీలు నిర్వహించే ఆలోచన ఉన్నదా?' అని మీడియా ప్రశ్నించగా.. 'అంతలేదు.. వాళ్లు రమన్నా రారు. అడిగినా రారు' అంటూ మంత్రి పొన్నం బాంబు పేల్చారు. దీంతో అక్కడున్న మంత్రి జూపల్లి ఒక్కసారిగా అవాక్కయ్యారు. వెంటనే ఇక ప్రెస్ మీట్ ముగిసిందని ప్రకటించారు. పొన్నం వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో నెటిజన్లు స్పందిస్తున్నారు. 'మిస్ వరల్డ్ కంటిస్టెంట్లను ఆగమాగం జేసి తెలంగాణ పరువు మొత్తం తీస్తిరి. మళ్లొకసారి రమ్మంటే రావడానికి వాళ్లేమైనా అమాయకులా?' అంటూ నవీన్ అనే నెటిజన్ పోస్టు పెట్టాడు. కాంగ్రెస్ నాయకుల వేధింపులకు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ భయపడిందంటూ మరో నెటిజన్ పోస్టు చేశాడు.

# తెలంగాణ పరువు తీశారు!

మొదటిపేజీ తరువాయి...

సమస్యలను విస్మరించి, అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా, కనీసం వారిని ఓదార్చకుండా, అందాల పోటీల్లో మాత్రం ఏకంగా ఏడుసార్లు పాల్గొన్నారని దుయ్యబట్టారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నదంటూనే.. అందాల పోటీల కోసం రూ.200 కోట్లు ఖర్చు పెట్టారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుతోనే మిస్ ఇంగ్లండ్ మ్యాగీ అందాల పోటీల నుంచి మధ్యలోనే వెళ్లిపోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ పరువు తీసిందని విమర్శించారు. మ్యాగీ ఆరోపణల వెనక బీఆర్‌ఎస్ ఉన్నదంటూ కాంగ్రెస్ నాయకుడు చామల కిరణ్‌రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదమన్నారు. అందాల పోటీదారులను తమ రియల్‌ఎస్టేట్ కార్యాలయాలకు తీసుకెళ్లి, గంటలకొద్దీ నిలబెట్టారని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, తన కుటుంబసభ్యులు సహా అందాల పోటీదారులకు ఏర్పాటు చేసిన డిన్నర్‌లో పాల్గొన్నారని, తన సోదరుడు తిరుపతిరెడ్డితో పోటీదారులకు మెమొంటోలు ఎలా ఇప్పించారని ప్రశ్నించారు. ఈ పోటీలకు, ఆయనకు ఉన్న సంబంధం ఏమిటని నిలదీశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ పేర్లు తీయకుండా కాంగ్రెస్ సీఎం, మంత్రులకు నిద్ర పట్టడంలేదని దుయ్యబట్టారు. అందాల పోటీలతో రాష్ట్రానికి ఏం తీసుకొచ్చారని బీఆర్‌ఎస్ నాయకురాలు రమాదేవి ప్రశ్నించారు.


**THE FEDERAL BANK LIMITED**
**Regd. Office: Aluva, Kerala.**

ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001. e-mail:bgrr-cpc@federalbank.co.in Ph:080-22074610/24/25

BGRR/Pvt Sale/2025-26 **NOTICE FOR PRIVATE SALE OF GOLD** 03/06/2025

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective branches on any date after 15-06-2025 as shown below:

Br. L.B.Nagar: Plot No. 142/A, SBH Colony, Venture 2, Near L B Nagar Ring Road, LB Nagar, Rangareddi, Telangana- 500 074, Ph.No. 040 24037333 :- 16726100091422,16726400026847. Br. Malkajgiri: H.No.1/29/1/2/1A, 6, Sanjay Nagar Colony, Malkajgiri, Hyderabad, Medchal Malkajgiri, Telangana- 500 047, Ph. No. 040-27050638 :- 16676400056601,16676400059720,16676400064449, 16676400064886,16676400064894,16676400064902. Br. Serilingampally: Vijaya Hospital Building, Madeenaguda, Serilingampally, Rangareddi, Telangana-500049, Ph. 040-23044355 :- 16886400109835,16886400099143,16886400110031,16886500029768. Br. Hyderabad/Madhapur: Arunodaya Colony, Near Image Gardens, Madhapur P O,Hyderabad, Rangareddi, Telangana-500 081, Ph. No. 040-23115250:- 15556400039529,15556500007640. Br. Ramachandrapuram: D.No. 25-35/1/G, Plot No 14 &15, NH-9, Opp. Mandal Office, Ramachandra Reddy Nagar, Ramachandrapuram,Hyderabad, Sanga Reddy District, Medak, Telangana- 502 032, Ph. No. 08455281145 :- 16056100286669,16056300138744,16056300139973. Br. Sangareddy: Elevated Ground Floor, Shri. Rajarajeshwari Castle, Plot No.5, Tirumala Enclave, Sy. No. 2, Pothireddypally, Sangareddy, Telangana- 502 032 :- 23536400007296,23536400007221. Br. Hyd / Vengal Rao Nagar: D No.8-3-191/95, Vengal Rao Nagar, Hyderabad-500038 :- 24716400001221.

Bangalore 03-06-2025 Vice President & Zonal Head